వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ శశాంక

హోమ్ ఓటింగ్ పటిష్టంగా చేపడతాం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, నవంబర్ 22 : ఈ నెల 23, 24 తేదీల్లో హోమ్ ఓటింగ్‌ను పటిష్టంగా చేపడుతన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే.శశాంక తెలిపారు. బుధవారం ఐడీవోసీలోని కార్యాలయంలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ప్రధాన ఎన్నికల అధికారి నితీష్‌కుమార్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌తో కలిసి కేంద్ర ఎన్నికల కార్యాలయం డిల్లీ నుండి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక వివరిస్తూ ఈ నెల 23, 24 తేదీల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియను ప్రారంభిస్తున్నామని, ఎటువంటి సమస్యలు రాకుండా సమస్యలు రాకుండా పటిష్టంగా చేపడతామని తెలిపారు. జిల్లాలో 101, డోర్నకల్, 102 మహబూబాబాద్ నియోజకవర్గాలలో ఓటరు స్లిప్పులను 87 శాతం పంపిణీ చేశామన్నారు. అదే విధంగా 7859 ఓటరు ఫోటో గుర్తింపు కార్డులు(ఎపిక్)లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి నితీశ్‌కుమార్ వ్యాస్ మాట్లాడుతూ... రిసెప్షన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూటషన్ సెంటర్లు అన్నీ సిద్దం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ ఓట్లు, టెండర్ ఓట్ల ప్రింటింగ్, ర్యాండమైజేసన్ పక్కాగా నిర్వహించాలన్నారు. అదనపు కలెక్టర్ డేవిడ్,జడ్జీసీఈవో.రమాదేవి, ఎన్నికల నోడల్ అధికారులు నర్మద, రామారావు, సుబ్బారావు, ఎన్నికల విభాగం తహసీల్దార్ పవన్‌కుమార్, రంజిత్, ఈడీఎం, అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్‌ను సమగ్ర అవగాహనతో చేపట్టాలి

మహబూబాబాద్, నవంబరు 22 : పోలింగ్‌ను సరైన అవగాహనతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే.శశాంక పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతుల్లో భాగంగా రెండో విడత అవగాహన కార్యక్రమాలను 21, 22 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, మరిపెడ మండలంలోని టీఎస్ మోడల్ స్కూల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే.శశాంక సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ విధానంపై పీఓలు, ఏపీఓలు తగిన జాగ్రత్తలతో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో విధులు పూర్తి అవగాహనతో నిర్వహించాలని చెప్పారు. నవంబర్ 30న చేపట్టే పోలింగ్‌కు ఒకరోజు ముందుగానే పోలింగ్ స్టేషన్‌లకు చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. డోర్నకల్, మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారులు నర్సింహారావు, అలివేలు, సహాయ రిటర్నింగ్ అధికారులు నాగభవాని, సైదులు, నరేశ్, భగవాన్‌రెడ్డి, శిక్షణ తరగతుల నోడల్ అధికారి రామారావు పాల్గొన్నారు.

కాంగ్రెసోళ్లు రైతు ద్రోహులు

- కరెంటు ఇవ్వకుండా అరిగోస పెట్టిండ్లు..
- ఓట్లడిగే హక్కు ఆ పార్టీ నాయకులకు లేదు..
- రైతులకు 24గంటల కరెంటిచ్చిన ఘతన బీర్ఎస్‌దే..
- మీ ఆడబిడ్డ హరిప్రియను ఆశీర్వదించండి
- పార్టీకి ద్రోహం చేసిన తుమ్మల, పొంగులేటి, కనకయ్యకు బుద్ధి చెప్పండి
- బయ్యారంలో మంత్రి సత్యవతిరాథోడ్

బయ్యారం రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

బయ్యారం,నవంబర్ 22 : కాంగ్రెస్సోళ్లు రైతు ద్రోహులని మ్రంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం మండలంలోని మండలంలోని అల్లిగూడెం, పందిపంపుల, కొత్తగూడెం, కస్తూరీనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఇల్లందు అభ్యర్థి హరిప్రియానాయక్ జడ్పీచైర్ పర్సన్ బిందుతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని చేశారు. అనంతరం బయ్యారంలో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని మాట్లాడారు. సుమారు 50 ఏండ్లు కాంగ్రెస్ పాలించినా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులు సరిగ్గా పంటలకు కరెంట్ అందక తీవ్ర ఇబ్బంది పడ్డారని తెలిపారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. అంతేకాకుండా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. గిరిజనులు దశాబ్దాల పోడు సమస్యను తీర్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేననే విషయాన్ని గిరిజనులు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ఆరాట పడుతుందని అధికారంలోకి వస్తే దోపడీ తప్పదని తెలిపారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి చేతుల్లో కాంగ్రెస్‌ను పెట్టారని అలాంటి వారు అధికారంలోకి వస్తే రాష్ట్రం దోపీడీ దొంగల చేతుల్లో పెట్టినట్టేనని తెలిపారు. పొంగులేటి, తుమ్మాల, కనుకయ్య వంటి వారు పార్టీ పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేశారని, వారికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన హరిప్రియా నాయక్‌ను ప్రజలు మీ ఆడ బిడ్డగా ఆశ్వీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడం కాయమన్నారు. విభజన హామీలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్రం మోసం చేసిందని, ఉక్కు పరిశ్రమతో పాటు సీతారామ ప్రాజెక్ట్ నీటిని బయ్యారం పెద్ద చెరువు, గార్ల, బయ్యారం మండాలాలకు తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టి సీఎం కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

1800 కోట్లతో ఇల్లందును అభివృద్ధి చేశా..

గడిచిన నాలుగెండ్ల కాలంలో ఎవ్వరూ చేయని విధంగా రూ. 1800 కోట్లతో ఇల్లందు నియెజకర్గాన్ని అభివృద్ధి చేశానని బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని గార్ల, ఇల్లందులో 100 పడకల ఆసుపత్రులు కట్టుకున్నాయని, ఇల్లందు బస్ డిపో సాధించుకున్నామని తెలిపారు. అంతేకాకుండా యువతకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్రంపై పోరాటం చేసేందుకు రెండు సార్లు దీక్ష చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని వేల ఎకరాలకుపైగా నీటిని అందించే సీతరామ ప్రాజెక్ట్‌తో ఈ ఇల్లందు సస్యశ్యామలంగా మారనుందని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవ చేసే అదృష్టం దక్కిందని, మరోసారి అవకాశం ఇస్తే మరింత సేవ చేస్తానని వివరించారు. ఓడిపోయినప్పటికీ బీఆర్ఎస్ పదవి కట్టబెడితే కనకయ్య పార్టీని వీడి సొంత ప్రయెజనం కోసం కాంగ్రెస్‌లో చేరారని, అలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. నియెజక వర్గ ప్రజలు తమ ఆడ బిడ్డగా నిండు మనస్సుతో ఆశ్వీర్వదించాలని వేడుకున్నారు.

350 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక..

ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లిగూడెం, చెరువు ముందు కొత్తగూడె, జగ్గుతండా, గౌరారంకు చెందిన 350 కుటుంబాలు మండల అధ్యక్షుడు తాత గణేశ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ కండవా కప్పి పార్టీలోని ఆహ్వారించారు. గ్రామాల్లో పర్యటిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌కు ప్రజలు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, ఉపాధ్యక్షుడు మురళీ కృష్ణ, నాయిని శ్రీను, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతు బంధు జిల్లా సభ్యుడు సోమిరెడ్డి, ఆత్మ జిల్లా సభ్యులు ఎనుగుల ఐలయ్య, శ్రీను, ఎంపీటీసీ భద్రయ్య, యూత్ నాయకులు వెంకన్న, లక్ష్మణ్ నాయక్, శ్రీను, నాయకులు రవి, వీరభద్రం, బాలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి కండవా కప్పుతున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్ బిందు

దళితుల్లో వెలుగులు నింపింది బీఆర్ఎస్సే

శంకర్‌నాయక్‌కే దళిత సంఘాల మద్దతు

గూడూరు, నవంబర్ 22 : దళితుల్లో వెలుగులు నింపి.. సమాజంలో ఉన్నతంగా నిలబెట్టింది సీఎం కేసీఆర్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గూడూరు ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా దళితులను ఓటు బ్యాంకుగా కాంగ్రెస్ మార్చుకుని దళితులను అనగతొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు సీఎం కేసీఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను ఆదుకునేందుకు దేశంలోనే ఎవరూ చేయని సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేపట్టి దళితుల ముఖాల్లో అనందాన్ని నింపారన్నారు. వేలమంది కుటుంబాల్లో నేడు దళిత బంధు పథకం వెలుగులు నింపి, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసిందని తమ మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనని, మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ సమావేశంలో మాదిగ హక్కుల సంఘం దండోర రాష్ట్ర కార్యదర్శి దర్శనం రామకృష్ణ, సీనియర్ నాయకుడు సోమారపు వీరస్వామి, అంబేద్కర్ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగుర్తి సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నాల యుగేందర్, బైండ్ల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంగుల శ్రీనివాస్, ఎంహెచ్‌డీ రాష్ట్ర నాయకుడు బొల్లం శ్రీనవాస్, జిల్లా అధ్యక్షుడు హెచ్ వెంకటేశ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ ఎల్లయ్య, మాల మహానాడు మండలాధ్యక్షుడు చీదురు హరీశ్, నాయకులు మందుల రఘు, గుగ్గిల నర్సింహ, బోడ సూరయ్య, సోషల్ మీడియా ప్రతినిధి మందుల ప్రవీన్, వెంకట్రాంనర్సయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎల్లయ్య

కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలె

- రెడ్యానాయక్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవిత

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవిత

నర్సింహులపేట, నవంబర్ 22 : కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవిత కోరారు. బుధవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కౌసల్యాదేవిపల్లి శివారు, రూప్లాతండా, బీమ్లా తండా, లోక్యతండా పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి కావాలంటే కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో వ్యయసాయం చేయడం అంటే రైతులు బయపడుతుండే.. నేడు రైతంటే రాజు లెక్క చూస్తున్నారని చెప్పారు. తండాల్లో మారాజ్యం ఏర్పాటు కోసం నూతన గ్రామ పంచాయతీలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామాలు, తండాలు అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే జరిగిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం మహాప్రాజెక్టు, వరికి మద్దతు ధరలు పెంచి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తురన్నారు. ఒకప్పుడు గ్రామాలు, తండాలు ఎట్లుండే.. ఇప్పుడేట్లున్నాయి. గుర్తు ఉంచుకోవాలన్నారు. ప్రతి తండాకు తారు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత రెడ్యానాయక్‌కే దక్కుతుందన్నారు. గ్రామాలకు, తండాల్లో తాగు నీటి ఇబ్బంది లేకుండా ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నారన్నారు. వాగులపై చెక్‌డ్యాంలు నిర్మిచడంతో సాగునీరు పుష్కలంగా అభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్ నాయకులు కే దామోదర్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి ముత్యం వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, వెంకన్న, సురేశ్ విష్ణురెడ్డి ఉన్నారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Thorrur Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Kolupula Kumaraswamy S/o Somaiah Resident of H.No. 3-142/1, S.V.N Road, Thorrur Village and Mandal of Thorrur, Mahabubabad Di. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

పురపాలకసంఘం తొర్రూరు, మండలం, మండల పరిషతకు తొర్రూరు, జిల్లా మరియు జిల్లా పరిషత్తు వరంగల్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్-రిజిస్ట్రారు మహాబూబాబాద్ వారి పరిధిలో గల తొర్రూరు రెవెన్యూ గ్రామములోని సర్వే నెం. 52/A మింజూలే ఖాళీస్థలం విస్తీర్ణం 120.00 చ.గ.లు సమము 100.46 చ.మీ. సదరు స్థలములో ఎలాంటి నిర్మాణములు లేవు. హద్దులు: తూర్పు: కట్కూరి పూలమ్మ గారి స్థలము, పడమర: గుగులోతు రాములు గారి స్థలము, ఉత్తరం: 100 ఫీట్ల ఆర్&బి రోడ్డు (వరంగల్ నుండి ఖమ్మం), దక్షిణం: నాగరబోయిన వెంకటమల్లు అమ్మిన స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117